# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 18 సంచిక: 357 | ఆదివారం, 24 ఆగస్టు 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



## పదవుల్లో సామాజిక న్యాయం ఏదీ?

### కాంగ్రెస్‌ను ఒకట్రెండు కులాలకే పరిమితం చేస్తారా?

### స్థానిక ఎన్నికలకు ముందే యాదవులకు పదవులివ్వండి

బీఆర్ఎస్ హయాంలో యాదవులకు
మస్తు అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకీ దుస్థితి?

**పీఏసీకి లేఖ రాసిన కాంగ్రెస్ యాదవ నేతలు**




**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో మరోసారి పదవుల వ్యవహారం చిచ్చురేపుతున్నది. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో సామాజిక న్యాయం పాటించడంలేదని, కాంగ్రెస్ పార్టీకి పునాదులే బీసీలని, అలాంటి బీసీలను విస్మరిస్తున్నారన్న అసంతృప్తి బీసీ నేతల్లో రాజుకుంటున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు ఇచ్చిన, ఇస్తున్న పదవుల్లో కొన్ని వర్గాలకే పెద్దపీట వేశారని, 'అసలు కాంగ్రెస్' వారికన్నా.. 'వలస కాంగ్రెస్'కే అందలం దక్కిందన్న అసంతృప్తి కార్యకర్తల్లో నెలకొన్నది. ఇదే విషయాన్ని పార్టీ కార్యకర్తలు, పలువురు సీనియర్ నేతలు తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నారు. పలు సందర్భాల్లో పార్టీ అధిష్ఠానం దృష్టికి కూడా తీసుకెళ్లారు. తాజాగా శనివారం గాంధీభవన్‌లో పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో పార్టీలోని బీసీలు.. ముఖ్యంగా యాదవులు తమకు పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ లేఖాస్త్రాన్ని సంధించారు. శుక్రవారం నాడు పీఏసీ కమిటీ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీనియర్ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, వీ హన్మంతరావు తదితరులకు పార్టీకి చెందిన యాదవ నేతలు లేఖ రాశారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు, మరీ ముఖ్యంగా యాదవులకు సముచిత స్థానం కల్పించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యాదవులు ఎంతో కష్టపడ్డారని, తొలి నుంచి పార్టీకి అండగా ఉన్న యాదవులకు మంత్రి పదవి సహా ముఖ్య పదవులేమీ ఇవ్వలేదని ఆ లేఖలో పేర్కొన్నారు.ఇప్పటివరకు యాదవ సామాజికవర్గం నుంచి ఇద్దరికి మాత్రమే ప్రభుత్వ పదవులు లభించాయని, కుర్మ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు విప్ పదవి, ప్రొఫెసర్ యాదయ్యకు టీజీపీఎస్సీ సభ్యుడిగా మాత్రమే అవకాశం ఇచ్చారని, ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని, దీనివల్ల యాదవ జాతికి పెద్దగా ఉపయోగం ఉండదని పేర్కొన్నారు. పార్టీలో కూడా తమకు

..మిగతా 3లో

---

యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా..

## నేనెందుకు రాజీనామా చేయాలి?

ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై
కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్
బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న
చిన్నస్వామి స్టేడియం
తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ



2

---

## తెలంగాణలో స్థానిక సమరం

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!
తెలంగాణలో స్థానిక సంస్థల
ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న
బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున
ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు
కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి
దిగాలని అధికార పార్టీ యోచన




3

---

## క్యాషియరే కన్నం వేశాడు..

చెన్నూరు ఎస్బీఐ చోరీ కేసులో
క్యాషియర్ రవీందర్‌నే సూత్రధారి
రూ. 12.61 కోట్ల బంగారం,
రూ. 1.10 కోట్ల నగదు అపహరణ
పది మందిని వలలోకి లాగిన రవీందర్ మాస్టర్ ప్లాన్



2

---

## అంతరిక్ష రంగంలో ప్రైవేట్‌కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

రాబోయే ఐదేళ్లలో
5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు
ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్
ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
గత 11 ఏళ్ల సంస్కరణలతో
350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
సామాన్యుడి జీవితాన్ని
స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
త్వరలో గగన్‌యాన్,
భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



3

---

## బాబు కోసం బనకచర్ల.. మోదీ కోసం ఇచ్చంపల్లి!

**తెలంగాణ నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు రేవంత్ సర్కారు అంగీకారం..
మేడిగడ్డకు మరణశాసనం
వ్యతిరేకించిన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు
ప్రాజెక్టు ప్రతిపాదనకు తలూపి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
ఇచ్చంపల్లి పూర్తయితే మేడిగడ్డ బరాజ్ బొండిగె పిసికినట్టే!
కాళేశ్వరాన్ని ఖతంచేసే కుట్రలో బీజేపీటీడీపీకాంగ్రెస్
జలసౌధలో ముగిసిన ఎన్‌డబ్ల్యూడీఏ కన్సల్టేషన్ భేటీ



2

---

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి
హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ



**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

కాళేశ్వరం అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని

..మిగతా 2లో

---

## హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు

గత ఏడాది జూలైలో హైడ్రా ఏర్పాటు చేసింది ప్రభుత్వం
కొత్త ప్రోగ్రామ్ కాబట్టి ఇంకా తెలుసుకోవాల్సి ఉంటుంది
సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ భాగానే చేస్తున్నాం
హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు : ఏవీ రంగనాథ్



**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై

..మిగతా 2లో

---

## ఓపెన్ ఏఐ హైదరాబాద్‌లో ఆఫీస్ పెడుతుందా..?

హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని కేటీఆర్ విజ్ఞప్తి
సెప్టెంబర్‌లో భారత్ పర్యటనకు ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ అల్ట్‌మన్
ఐటీ హబ్‌గా హైదరాబాద్ ప్రాధాన్యం.. కేటీఆర్ అభిప్రాయం
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగానికి హైదరాబాద్ గేట్‌వేగా



**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

హైదరాబాద్ టెక్ హబ్‌గా వేగంగా ఎదుగుతోన్న నేపథ్యంలో, అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఓపెన్‌ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తాజాగా ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నెలలో భారత్ పర్యటనకు వస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఆయనకు 'ఎక్స్' వేదిక ద్వారా స్వాగతం పలికారు. హైదరాబాద్ అనేది ప్రపంచ స్థాయి ఐటీ హబ్ మాత్రమే కాకుండా, ఆధునిక సాంకేతికతలకు అనువైన మౌలిక సదుపాయాలతో ఉన్నదని ఆయన గుర్తుచేశారు. భారత్‌లో తమ

..మిగతా 3లో

---



## ఇందిరమ్మ ఇండ్ల విస్తీర్ణంలో వెసులుబాటు కల్పించండి

మంత్రి పొంగులేటితో
ఎంపీ ఈటల రాజేందర్ భేటీ
డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో
సమస్యలపై చర్చ
ఆలాట్మెంట్ ప్రక్రియలో
లోపాలు, పేదల
కేటాయింపుల ఆలస్యం
కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల
మధ్య చర్యలపై స్పష్టత

**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ, మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు

..మిగతా 2లో


## హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు...



**మొదటిపేజీ తరువాయి**

కీలక వ్యాఖ్యలు చేశారు. ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ .. "హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము భాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం" అన్నారు.హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. "నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. "60-65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. CSR పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిపై చేసి కబ్జాలను నిరోధిస్తాం" అని హెచ్చరించారు.అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. "తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగాము" అని గర్వంగా చెప్పారు.

## క్యాషియరే కన్నం వేశాడు..



**మంచిర్యాల ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్బీఐ2 బ్రాంచ్ చోరీ కేసు సినిమాకథలా మారింది. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న రవీందర్‌నే అసలు సూత్రధారి అని పోలీసులు గుర్తించారు. బ్యాంక్‌లో పని చేస్తూ నమ్మకాన్ని తాకట్టు పెట్టి, డబ్బులపై కన్నేశారు. రూ. 12.61 కోట్ల విలువైన బంగారం, రూ. 1.10 కోట్ల నగదును కన్నుగప్పే ప్లాన్ వేసిన రవీందర్... 'కస్టమర్ల డబ్బులు కాపాడాలి' అనే బాధ్యత వదిలి, 'అంతా నాదే' అన్న ఆశతో చోరీకి తెగబడ్డాడట. క్యాషియర్ రవీందర్‌కు బ్యాంక్ పనులు సరిపోలేదో ఏమో కానీ, బంగారం, కరెన్సీ లెక్కపెట్టడమే కాదని, వాటిని తనకే సొంతం చేసుకోవాలని కలలు కన్నాడు. దాంతో బ్యాంక్ భద్రతా బెల్స్ మోగుతున్నా, తనలోని నిజాయితీ స్విచ్ ఆఫ్ చేసి, అదే డబ్బులతో కొత్త సెట్టింగ్‌లు పెట్టేశాడు. ఒక్కడితో సర్దుకోవడం ఎందుకనుకున్నాడో ఏమో కానీ, రవీందర్‌తో పాటు మరో 10 మందిని కూడా ఈ మాయలోకి లాగేశాడు. నోట్ల మత్తులో నమ్మకం మాయం... విశ్వాసం కరిగిపోగా, పోలీసులు మాత్రం ఒక్కొక్కరిని రౌండ్‌అప్ చేస్తూ నిజాన్ని బయటపెట్టారు. బ్యాంక్ అనగానే మనసులో మొదట వచ్చే పదం నమ్మకం. కానీ ఈ కేసుతో ఆ లాక్ తెరుచుకుంది. కస్టమర్లు పెట్టిన నిధుల రక్షకుడే దొంగగా మారిపోవడం చూసి ప్రజలు షాక్‌లో పడ్డారు. అంత పెద్ద మొత్తం ఒకే షాట్‌లో వెళ్లిపోవడంతో... ఇకపై బ్యాంక్‌లో డబ్బు పెట్టేముందు 'క్యాషియర్ ఎవరబ్బా?' అని కూడా కస్టమర్లు చెక్ చేసుకోవాల్సిందే అనిపిస్తోంది.

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- **ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్**


**బెంగళూరు ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్ జట్టు కరోనా వ్యాప్తి పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

# బాబు కోసం బనకచర్ల.. మోదీ కోసం ఇచ్చంపల్లి!..

- **తెలంగాణ నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
- **ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు రేవంత్ సర్కారు అంగీకారం.. మేడిగడ్డకు మరణశాసనం**
- **వ్యతిరేకించిన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు**
- **ప్రాజెక్టు ప్రతిపాదనకు తలూపి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**

**'ఒక్క పిల్లర్ కుంగిన మేడగడ్డ బరాజ్‌ను ప్రభుత్వం ఎందుకు మరమ్మతు చేయడం లేదు?' అని బీఆర్ఎస్, నమస్తే తెలంగాణ ఎప్పటినుంచో ప్రశ్నిస్తున్నయ్. దీని వెనుక కాళేశ్వరాన్ని నిర్వీర్యం చేసే పెనుకుట్ర దాగున్నదని మొత్తుకున్నయ్. ఆ అనుమానాలే నిజమైనయ్, మొదట మేడిగడ్డకు, తర్వాత మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకు మరణశాసనం రాసేందుకు రంగం సిద్ధమైంది. బీజేపీ-తెలుగుదేశం-కాంగ్రెస్ మేడిగడ్డపై ముప్పేట దాడి చేయబోతున్నయ్. మేడిగడ్డను నిండు గోదారిలో నిలువునా ముంచేసే ఇచ్చంపల్లికి రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. కింద బనకచర్ల పేరుతో ఏపీ పట్టుకుపోతే.. పైన కావేరి కథ చెప్పి కేంద్రం ఎత్తుకుపోతే.. గోదావరి నీళ్లు లేక గోస పడబోతున్నది తెలంగాణ. ఇదీ భవిష్యత్ చిత్రం.**




**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

ఏకంగా తెలంగాణ గడ్డ మీదనే.. తెలంగాణకు ఆయువుపట్టులాంటి మేడిగడ్డ బరాజ్‌కు మరణశాసనం లిఖించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఇచ్చంపల్లి బరాజ్ నిర్మాణానికి ఎన్‌డబ్ల్యూడీఏ చేసిన ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. రాష్ట్రాల కన్సల్టేషన్ మీటింగ్‌లో ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ఇచ్చంపల్లి ప్రాజెక్టును వ్యతిరేకించిన ఏపీ కూడా అందుకు తాజాగా అంగీకారం తెలపడం కుట్రలను బయటపెడుతున్నది. 'గోదావరి జలాల్లో మా వాటా జలాల మళ్లింపునకు ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకోం. ట్రిబ్యునల్ కేటాయించిన మేరకు వాటా జలాల వినియోగానికి ప్రాజెక్టులను చేపడుతున్నాం' అంటూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తేల్చిచెప్పింది. వాటా జలాలకు ఎలాంటి నష్టం ఉండబోదని హామీ ఇస్తే ఇచ్చంపల్లి నుంచి గోదావరికావేరీ లింక్ ప్రాజెక్టుకు అంగీకరిస్తామని తెలంగాణ, ఏపీ అంగీకారం తెలిపాయి. ఈ మేరకు ఎన్‌డబ్ల్యూడీఏ (నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ) భేటీలో ఆయా రాష్ట్రాలు తమ అభిప్రాయాలు వెల్లడించాయి. జీసీ లింక్ ప్రాజెక్టుపై బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలతో 6వ కన్సల్టెంట్ మీటింగ్‌ను ఎన్‌డబ్ల్యూడీఏ టాస్క్‌ఫోర్స్ కమిటీ, సీడబ్ల్యూసీ చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో శుక్రవారం ఉదయం జలసౌధలో నిర్వహించారు. తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధికారులు నేరుగా సమావేశానికి హాజరుకాగా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు హైబ్రిడ్ మోడ్‌లో హాజరయ్యారు. ఒడిశా అధికారులు సమావేశానికి హాజరుకాలేదు. ఈ భేటీల్లో జీసీ లింక్‌పై ఆయా రాష్ట్రాల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుపై రాష్ట్రాలు లేవనెత్తుతున్న సాంకేతిక అంశాలపై చర్చించారు.

**జీసీ లింక్‌లో భాగం చేయొద్దు : కర్ణాటక**

కర్ణాటక రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ ఈక్విటబుల్ రేషియో ప్రకారం తమకు మళ్లింపు జలాల్లో 45 టీఎంసీల వాటా రావాల్సి ఉన్నదని, కనీసం 40 టీఎంసీలైనా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. తుంగభద్ర డ్యామ్ పూడికతో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని, బేడ్తి వార్దా లింక్‌తో తమకు ఒరిగే ప్రయోజనం ఏమీ లేదని, దానికి బదులు తుంగభద్ర ఎగువన ప్రత్యేకంగా ఒక ఇంట్రా లింక్ ప్రాజెక్టు ఇవ్వాలని, జీసీ లింక్‌లో తమను భాగం చేయవద్దని కర్ణాటక తేల్చిచెప్పింది.

**ఎక్కువ వాటా మాకే ఇవ్వాలి : మహారాష్ట్ర**

మహారాష్ట్ర తరపు ప్రతినిధులు మాట్లాడుతూ గోదావరి, కృష్ణాలో అత్యధిక పరీవాహక ప్రాంతం తమదేనని, అయినా తమకు చుక నీటిని కూడా కేటాయించకపోవడం ఏమిటని నిలదీశారు. జీసీ లింక్‌లో నీళ్లు ఇవ్వకున్నా ఫర్వాలేదని, కానీ, ఇంద్రావతి సబ్ బేసిన్‌లోని 41 టీఎంసీలను వాడుకునేందుకు తాము ప్రతిపాదిస్తున్న ఇంట్రా లింక్ ప్రాజెక్టును నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదీగాక ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం గోదావరి నుంచి కృష్ణాకు తరలించే జలాల్లో ఎకువ వాటా తమకే ఇవ్వాలని తేల్చిచెప్పారు.

**ఇచ్చంపల్లికి సై : కాంగ్రెస్ సర్కారు**

ఇచ్చంపల్లి బరాజ్‌తో మేడిగడ్డ బరాజ్‌కు తీవ్ర ముప్పు వాటిల్లనున్నది. అయినా ఆ ప్రతిపాదనలకు తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అంగీకారం తెలిపింది. భేటీలో ఇరిగేషన్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఇంటర్‌స్టేట్ విభాగం ఎస్ఈ సల్లా విజయ్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ (గోదావరి) సుబ్రహ్మణ్యప్రసాద్ పాల్గొన్నారు. ఇచ్చంపల్లి నుంచి జీసీ లింకును చేపట్టేందుకు అంగీకరించారు. మళ్లించే 148 టీఎంసీల జలాల్లో తెలంగాణకు కేవలం 45 టీఎంసీలే (27శాతం) కేటాయించారని, అవి సరిపోవని 74 టీఎంసీలు (50శాతం) ఇవ్వాలని రాహుల్ బొజ్జా డిమాండ్ చేశారు. తెలంగాణకు మళ్లించే జలాలను ఏ బేసిన్‌లోనైనా వాడుకునే స్వేచ్ఛను ఇవ్వాలని, నీటి కోటా వినియోగానికి రెండు రిజర్వాయర్లను కేంద్రమే నిర్మించి ఇవ్వాలని కోరారు. గోదావరిలో తెలంగాణ వాటా 968 టీఎంసీలకు రక్షణ కల్పించాలని, జలాల మళ్లింపునకు తొలుత ఛత్తీస్‌గఢ్ నుంచి అంగీకారం తీసుకోవాలని తెలిపారు. దిగువ గోదావరిలో తెలంగాణ వాటా జలాల వినియోగానికి తొలి ప్రాధాన్యమివ్వాలని, ఆ తర్వాతే జీసీ లింక్‌లో మళ్లింపు చేపట్టేలా చూడాలని స్పష్టంచేశారు. సమ్మకసాగర్ ప్రాజెక్టుపై ప్రభావం పడకుండా ఆపరేషన్ ప్రొటోకాల్ షెడ్యూల్‌పై సిమ్యులేషన్ స్టడీస్ చేయాలని వెల్లడించారు. ఇచ్చంపల్లి నుంచి సాగర్‌కు నీటిని సరఫరా చేసేందుకు కాలువ తవ్వకం కోసం తెలంగాణలో చాలా వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని, ఆ ముంపును తగ్గించాలని కోరారు. నీటిని నేరుగా సాగర్ ప్రాజెక్టులోకి తీసుకెళ్లకుండా టెయిల్‌పాండ్‌కు తరలించి అకడి నుంచి తీసుకెళ్లాలని సూచించారు. జీసీ లింక్‌లో కర్ణాటకకు అదనంగా 16 టీఎంసీలు కేటాయించారని, అయితే నీటిని ఎక్కడి నుంచి వినియోగించుకుంటారనేది చెప్పలేదని, ఒకవేళ కృష్ణా బేసిన్‌లో రీప్లేస్‌మెంట్ పేరిట వినియోగానికి అనుమతిస్తే అది జూరాల ప్రవాహాలపై ప్రభావం చూపుతుందని, దీనిపై స్పష్టతనివ్వాలని కోరారు. జీసీ లింక్‌లో ఇచ్చే వాటాతో పాటు రాష్ట్రంలోని కరువు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఇచ్చంపల్లి నుంచి 200 టీఎంసీల వరద జలాలను వాడుకునేలా అనుమతివ్వాలని తెలంగాణ కోరింది.

ఏపీ ప్రతిపాదించిన మరో 4 ఇంట్రా లింక్ ప్రాజెక్టులు చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ సీమ్, బాబు జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వైఎస్ఆర్ పల్నాడు డ్రాట్ మిటిగేషన్ ప్రాజెక్ట్, గుండ్రేవుల రిజర్వాయర్లను తెలంగాణ వ్యతిరేకించింది. వాటిని తిరస్కరించాలని ఎన్‌డబ్ల్యూడీఏకు స్పష్టంచేసింది. ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర సంస్థలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేసింది. అన్ని రాష్ట్రాలూ సమ్మతించాకే ప్రాజెక్టుపై ముందుకెళ్లాలని తెలిపింది.

**ఇచ్చంపల్లికి ఓకే : ఏపీ**

భేటీల్లో ఏపీ తరఫున జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నర్సింహమూర్తి పాల్గొన్నారు. గోదావరిలో నీటి లభ్యతపై 2023లో సీడబ్ల్యూసీ ఇచ్చిన రిపోర్టు సరిగా లేదని, అన్ని రాష్ట్రాల వినియోగాలను పరిగణలోకి తీసుకోలేదని వెల్లడించారు. ఆ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తే తమ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుందని తెలిపారు. జలాల మళ్లింపునకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి అంగీకారం తీసుకోవాలని చెప్పారు. ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మాణానికి అంగీకరిస్తున్నట్టు తెలిపారు. పోలవరం నుంచే గోదావరి కావేరీ లింక్‌ను చేపట్టే ప్రతిపాదనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. గోదావరి నుంచి జలాలను మళ్లించి సాగర్, సోమశిల ప్రాజెక్టుల్లో వేయాలన్న ప్రతిపాదనలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయా జలాశయాల్లో తమకు క్యారీ ఓవర్ స్టోరేజీ ఉన్నదని, ఆ వాటాలు తేల్చాలని, లేదంటే ఇతర రాష్ట్రాలూ వాటా అడిగే అవకాశమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కాబట్టి అకడి నుంచి నీటి తరలింపు సులువు కాదని వెల్లడించారు. తుంగభద్ర బేసిన్‌లోని కరువు ప్రాంతాలకు నీళ్లివ్వాలని ప్రతిపాదించారు.

**గోదావరి జలాల మళ్లింపును ఒప్పుకోం : ఛత్తీస్‌గఢ్**


ఈ భేటీలో ఛత్తీస్‌గఢ్ సీఈ బండారి పాల్గొని తమ రాష్ట్ర అభిప్రాయాన్ని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని జలాలనే ప్రస్తుతం తరలిస్తామని ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ట్రిబ్యునల్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి గోదావరి జలాల్లో 301 టీఎంసీలను కేటాయించిందని, అందులో ఇప్పటికే 164 టీఎంసీలను వివిధ ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకుంటున్నామని వెల్లడించారు. మిగిలిన వాటా జలాల వినియోగానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా 100 టీఎంసీల వినియోగానికి బోద్ ఘాట్ బహుళార్థ సాధక ప్రాజెక్టును చేపడుతున్నామని వివరించారు. ప్రాజెక్టు ద్వారా జలవిద్యుత్తు ఉత్పత్తితో పాటు 4 లక్షల హెక్టార్లకు సాగునీటిని, తాగు, పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకుంటామని తేల్చిచెప్పారు. మొత్తంగా ట్రిబ్యునల్ అవార్డు మేరకు తమ వాటా నీటిని తాము వినియోగించుకుంటామని స్పష్టంచేశారు. ఇక ఇచ్చంపల్లి వద్ద 87 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌తో బరాజ్ నిర్మిస్తే తమ రాష్ట్రంలో 170.6 హెక్టార్ల భూమి, 4 గ్రామాలు ముంపునకు గురవుతాయని తెలిపారు. జౌర్నాల పాయింట్ వద్ద ఒడిశాను ఒప్పించి ప్రాజెక్టును నిర్మించి అందులో 50 శాతం నీటి వినియోగానికి అనుమతివ్వాలని కోరారు.

**అవి గోదావరి జలాలుగా భావించొద్దు : అతుల్ జైన్**

జీసీ లింక్ ప్రాజెక్టుపై రాష్ట్రాలు వెల్లడించిన అభిప్రాయాలను ఎన్‌డబ్ల్యూడీఏ టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ అతుల్‌జైన్ స్పందించారు. రాష్ట్రాలు వ్యక్తం చేసిన అభ్యంతరాలన్నింటినీ దాదాపు తోసిపుచ్చారు. తెలంగాణ కోరిన మేరకు మళ్లింపు జలాల్లో 50 శాతం వాటా ఇవ్వడం కుదరదని కరాకండిగా తేల్చిచెప్పారు. అదీగాక ఛత్తీస్‌గఢ్ లేవనెత్తిన అంశాలకు జవాబిచ్చారు. ఆ రాష్ట్ర వాటా జలాలను ముట్టుకోబోమని వెల్లడించారు. ప్రస్తుతం జీసీ లింక్‌లో మళ్లించేవి గోదావరి జలాలుగానే భావించవద్దని, హిమాలయ నదుల నుంచి గోదావరికి మళ్లించబోయే జలాలను తరలిస్తున్నట్టుగా భావించాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్ తన వాటా జలాల వినియోగానికి మరో 15 నుంచి 20 ఏళ్ల సమయం పడుతుందని, అప్పటివరకు హిమాలయ నదుల నుంచి జలాలను గోదావరికి మళ్లిస్తామని తెలిపారు. అప్పటివరకు గోదావరి జలాలను తాత్కాలికంగానే జీసీ లింక్ కోసం మళ్లిస్తామని, ఒకవేళ ఛత్తీస్‌గఢ్ ఎప్పుడైతే నీటిని వినియోగించుకుంటుందో అప్పటి నుంచి జీసీ లింక్ ద్వారా నీటి తరలింపు నిలిపేస్తామని వివరించారు. అప్పటి వరకు జీసీ లింక్‌లో తాతాలికంగానే ఛత్తీస్‌గఢ్ నీటిని వాడుకుంటామని స్పష్టంచేశారు. గోదావరిలో ఒక చుక కూడా వాడుకోబోమని స్పష్టంచేశారు. అన్ని రాష్ట్రాలూ పెద్దమనసు చేసుకుని ముందుకు రావాలని, జీసీ లింక్ ప్రాజెక్టుకు అంగీకారం తెలపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలు ప్రతిపాదిస్తున్న ఇంట్రా లింక్ ప్రాజెక్టులను తోసిపుచ్చారు. నేషనల్ పర్‌స్పెక్టివ్ ప్లాన్ (ఎన్‌పీపీ) లో భాగంగా తీసుకున్న ప్రాజెక్టులకే కేంద్రం నిధులు సమకూర్చుతుందని, అందులో భాగంగా ఏ ప్రాజెక్టుకూ నిధులు సమకూర్చబోదని తేల్చిచెప్పారు. త్వరలోనే అన్ని రాష్ట్రాలతో మరోసారి కన్సల్టేషన్ మీటింగ్ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కాగా జీసీ లింక్ ప్రాజెక్టుకు తమిళనాడు, పుదుచ్చేరి ఇప్పటికే అంగీకారం తెలిపాయి. సమావేశానికి ఒడిశా, మధ్యప్రదేశ్ దూరంగా ఉన్నాయి. భేటీలో ఎన్‌డబ్ల్యూడీఏ సీఈ దేవేందర్‌రావు, తెలంగాణ తరఫున ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ పాటిల్, ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్, ఇంటర్‌స్టేట్ ఎస్ఈ విజయ్ కుమార్, గోదావరి డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్య ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్ల విస్తీర్ణంలో వెసులుబాటు కల్పించండి..

**మొదటిపేజీ తరువాయి**



కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటుందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో DRC సమావేశం ఏర్పాటు చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు.ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

**మొదటిపేజీ తరువాయి**

ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్తలైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





## ఓపెన్ ఏఐ హైదరాబాద్‌లో ఆఫీస్ పెడుతుందా..?

**మొదటిపేజీ తరువాయి**

కార్యకలాపాలు విస్తరించాలనుకుంటున్న ఓపెన్ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ ఆదర్శవంతమైన గేట్‌వే (Gateway) అవుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఐటీ, బహుళజాతి కంపెనీలు, స్టార్టప్‌లు, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో పాటు, స్కిల్డ్ మానవ వనరులు హైదరాబాద్‌లో సమృద్ధిగా ఉన్నాయని కేటీఆర్ వివరించారు .ఈ క్రమంలో ఓపెన్ఏఐ హైదరాబాద్‌ను తన ప్రధాన కేంద్రంగా ఎంచుకుంటే, భారతదేశం మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో కొత్త దిశ నిర్ధేశం అవుతుందని తెలిపారు. కేటీఆర్ స్వయంగా శామ్ అల్ట్‌మన్‌కు ఆహ్వానం పలుకుతూ, "భారత్‌లో అడుగు పెట్టబోతున్న ఓపెన్ఏఐకి హైదరాబాద్ సరిగ్గా సరిపోతుంది" అంటూ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## పదవుల్లో సామాజిక న్యాయం ఏదీ?

**మొదటిపేజీ తరువాయి**

ప్రాధాన్యం లేకుండా పోయిందని, పీసీసీ ఉపాధ్యక్షుల్లో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చారని, రెడ్డి సామాజిక వర్గం నుంచి ఐదుగురు, వెలమ కులం నుంచి ఇద్దరు, ముస్లింలు, మున్నూరు కాపుల నుంచి ముగ్గురేసి ఉన్నారని, కానీ, యాదవుల నుంచి ఒక్కరు కూడా లేరని, జనరల్ సెక్రటరీల్లో 12 మంది రెడ్డీలు, మున్నూరు కాపులు ఏడుగురు, గౌడ్‌లు ఎనిమిది ఉన్నారని, యాదవుల నుంచి ఒక్కరే ఉన్నట్టు పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో పెద్దపీట**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు యాదవులకు అన్ని స్థాయిల్లోనూ అవకాశాలు వచ్చాయని, మంత్రి పదవి మొదలు కార్పొరేషన్ పదవుల వరకు అనేకం వచ్చాయని, యాదవుల సంక్షేమానికి కూడా రూ.ఏడు వేల కోట్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేటాయించారని, తద్వారా యాదవ జాతికి అనేక ప్రయోజనాలు సమకూరాయని లేఖలో వివరించారు.

**నిర్ణయం తీసుకోవాల్సిందే**

శనివారం గాంధీభవన్‌లో జరిగే పీఏసీ సమావేశంలో పార్టీ, ప్రభుత్వ పదవులపై నిర్ణయం తీసుకుంటారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందని యాదవ ప్రతినిధులు చెప్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే యాదవులకు పదవులు ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కనీసం 68 జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు తమకు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**రెడ్డి కులానికి 51 కీలక పదవులు**

ఇక ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మొదలు కీలక ప్రతినిధులుగా 51 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారని యాదవ నేతలు పేర్కొన్నారు. వేం నరేందర్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, శివసేనారెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, కోదండరెడ్డి.. ఇలా అనేకమందిని సలహాదారులుగా, కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమించారని, ఇది సామాజిక సమతుకం అవుతుందా? అని ప్రశ్నించారు. నిన్న మొన్న పార్టీలో చేరిన సీతాదయాకర్‌రెడ్డికి కూడా పదవులు ఇచ్చారని, 'అసలు కాంగ్రెస్'లో ఉన్న బీసీలను మాత్రం పదవులకు దూరంగా పెట్టారని పేర్కొన్నారు. ఇక రెడ్డి కులం తర్వాత ప్రభుత్వ, పార్టీ పదవుల్లో అత్యధిక లబ్ధి పొందింది కమ్మ కులం వారని, మొత్తంగా ప్రభుత్వంలోని కీలకమైన 12 పదవులు కమ్మవాళ్లకే ఇచ్చారని, రాష్ట్రంలో కమ్మ, వెలమ కులాల జనాభా ఎంత? వారికి వస్తున్న పదవులెన్ని? అన్నదానిపై పార్టీ అధిష్ఠానం అంచనా వేసుకోవాలని సూచిస్తున్నారు. కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావుకు మంత్రి పదవి, రేణుకాచౌదరికి రాజ్యసభ పదవి, పార్టీ మారి వచ్చిన అరికపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి, గుర్రం మల్సూర్‌కు సీపీఆర్వో పదవి ఇచ్చారని, మన్నె సతీశ్, రాయల నాగేశ్వరరావు, మొవ్వ విజయబాబు వంటివారికి కార్పొరేషన్ల చైర్మన్ పదవులు ఇచ్చారని పేర్కొన్నారు.



## సురవరంకు మరణం లేదు

- **సిపిఐ వనపర్తి కార్యదర్శి రమేశ్.**

**వనపర్తి,ఆగష్టు 23 (ప్రజాస్వరం):**

సురవరం సుధాకర్ రెడ్డి మరణించిన ఆయన సమసమాజ ఆశయం, ఎర్రజెండాకు మరణం లేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోవనపర్తి అంబేద్కర్ చౌకులో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి సంతాపం తెలిపారు. మాట్లాడుతూ.. సమసమాజ ఆశయం కోసం పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన తండ్రి స్వాతంత్ర సమరయోధుడు సురవరం వెంకట్రామారెడ్డి, పెదనాన్న సురవరం ప్రతాపరెడ్డి పోరాటాలనుపునికి పుచ్చుకొని విద్యార్థి దశనుంచే ఉద్యమాలను నడిపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిపిఐ కీలకపాత్రపోషించారు అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల అభ్యున్నతే కేంద్రంగా చట్టసభల్లో బయట ఉద్యమాలు నడిపారన్నారు. రెండుసార్లు ఎంపీగా, మూడుసార్లు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవులకే వన్నెతెచ్చారన్నారు.ఆశయాలకు అంకితం కావటమే నిజమైన నివాళి కాగలదు అన్నారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షులు కళావతమ్మ, కవి జనజ్వాల, రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, శ్రీదేవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుతుబు,ఎత్తం మహేష్,రమణ,తాపీ మేస్త్రీల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఎస్టి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంధం నాగరాజు, గోపాల్పేట మండల కార్యదర్శి శాంతయ్య,పానుగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, ఏదుట్ల గ్రామ కార్యదర్శి కోటయ్య, బాలేమియా,వెంకటమ్మ,జ్యోతి, సుప్రియ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- **రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు**
- **ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన**
- **గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని**
- **సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి**
- **త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం**

**న్యూఢిల్లీ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**



భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.



## టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**భీంగల్,ఆగష్టు23(ప్రజాస్వరం):**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భీంగల్ మండలంలో నిర్మిస్తున్నటువంటి వంద పడకల హాస్పిటల్ మిగిలిన పనులను,వెజ్ అండ్ నాన్ వెజ్ మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని,తహసిల్దార్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ ఆఫీసు,అగ్రికల్చర్ ఆఫీసు,ఎంఈఓ ఆఫీస్,డిగ్రీ కాలేజ్,గెస్ట్ హౌస్,నూతనంగా సాంక్షన్ అయినటువంటి కోర్టుకు,ముచ్కూర్ సొసైటీ భవనం,రహత్ నగర్ లో గోదాములు, నూతన భవనాలు మంజూరు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని,దీనికి సానుకూలంగా స్పందించి వెంటనే డిప్యూటీ సీఎం&హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహాకి,ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కి ఫోన్లో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేస్తామని, నూతన భవనాలు మంజూరు ఇస్తామని తెలపడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,కార్యదర్శి భోజ గౌడ్,నాయకులు మల్లెల లక్ష్మణ్, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, పిట్ల శీను,రావుల మోహన్,ఏఎంసి డైరెక్టర్ జీవన్,భీంగల్ సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి,సిహెచ్ రాకేష్,శ్రీధర్ గౌడ్,ఎస్పీ రత్నం,పల్లె శేఖర్,కొరడి లింబాద్రి,బీసీ అధ్యక్షుడు రాజు,నల్లూరి శ్రీను, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మద్ సాధిక్ కామెంట్స్

**విశాఖపట్నం,ఆగష్టు 23(ప్రజాస్వరం):**



జీ వీ ఎం సీ కార్పొరేటర్ల స్టడీ టూర్ ప్రకటించారు.కౌన్సిల్ లో కూడా చెప్పారు.గతంలో నాలుగు స్టడీ టూర్లు నిర్వహించారు.రమణకు కాంట్రాక్ట్ ఇచ్చారు.హిమాచల్ ప్రదేశ్ లో బస్సుకు ప్రమాదం 13 గంటలు నరకయాతన పడ్డాం. రెండో సారి కూడా బస్సుకు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. స్టడీ టూర్ కి సురక్షిత కరువయ్యింది. రమణ ఫోన్లు లిఫ్ట్ చేయలేదు. సంపత్ కుమార్ హయాంలో విమానంలో వచ్చాం. కాంట్రాక్టర్ మారుస్తాం అని చెప్పారు. 2024లో అప్పటి మేయర్ కు స్రవంతి ట్రావెల్స్ కి మార్చాలి అని వినతి పత్రం ఇచ్చాం.గతంలో ఈ కాంట్రాక్టర్ ను విమర్శించిన పీలా శ్రీనివాసరావు ఇప్పుడు ఇతనికే కాంట్రాక్ట్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. సదరన్ ట్రావెల్స్ మేనేజర్ గా పని చేసిన రమణ.స్వంతంగా స్రవంతి ట్రావెల్స్ నిర్వహణలో కొందరు కార్పొరేటర్లు రమణకు వత్తాసు పలుకుతున్నారు. కమిషనర్ స్పందించి రమణను దూరం పెట్టాలి. గతంలో అవినీతి జరిగిందని చెప్పిన మేయర్ ఇప్పుడు అదే వ్యక్తికి కాంట్రాక్ట్ ఇవ్వడం దారుణం. కార్పొరేటర్ల భద్రత మీద లెక్క లేదా. కౌన్సిల్ భోజనాలు కూడా నాసిరకం ఏ కూటమి నాయకుడు కి తెలిసిన క్యాటరింగ్ సంస్థ తెలీడం లేదు.ఈ భోజనం తరువాత అనారోగ్యానికి గురయ్యాను.



## సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన సిపిఐ

**వలిగొండ,ఆగష్టు 23(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి 10 గంటలకు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సంతాప సభకు మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామిఅధ్యక్షత వహించారు...ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండి విద్యార్థి, యువజన ఉద్యమాలలో తనదైన శైలి వేశారు, కమ్యూనిస్టు రాజకీయాల్లో అలవర్చుకొని జాతీయ స్థాయి వరకు ఎదిగారని వారు అన్నారు. 1998, 2004 వరకు రెండు పర్యాయాలు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు ఎంపీగా ఉన్నప్పుడు అనేక చట్టాలు అమలు జరిగాయని , ప్రధానంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం అమలు చేశారని అన్నారు .ఈ చట్టాల ద్వారా అట్టడుగు ప్రజలకు ఎంతో ఉపాధి చూపిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి ,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు శీలం స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట)ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

- **శాసనసభ్యులు మేఘారెడ్డి**

**వనపర్తి,ఆగష్టు 23 (ప్రజాస్వరం):**

వనపర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట) ను ఎంతో ఆహ్లాద భరితంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్‌గేట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్థానిక సమరం...

- **బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!**
- **తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం**
- **రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు**
- **బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక**
- **పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం**
- **ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన**

**హైదరాబాద్ ఆగస్టు 23 (ప్రజాస్వరం):**




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమవేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.





# అంతరిక్ష పరిశోధనల్లో ప్రధాని మోడీ కృషి అమోఘం : మెదక్ ఎంపీ రఘునందన్ రావు

- **రైతులను ఇబ్బంది పెడితే ఉద్యమం తప్పదని హెచ్చరించిన ఎంపీ రఘునందన్ రావు**

**గజ్వేల్ / వర్గల్ (ప్రజాస్వరం) :**

రైతులు వేసుకున్న పంటలు పండకుండా కరెంట్ కట్ చేసారని,వెంటనే కరెంట్ పునరుద్ధరణ చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అవుసులోని పల్లిలోని నవోదయ విద్యాలయంలో స్పేస్ డే నీ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రఘునందన్ రావు పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. అంతరిక్ష పరిశోధనల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి గురించి విద్యార్థులకు రఘునందన్ వివరించారు. వర్గల్ లో తాము సాగు చేసుకుంటున్న భూములలో విద్యుత్ కట్ చేసారని రైతులు ఎంపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గల్ మండల కేంద్రం లో గత ప్రభుత్వం రైతుల నుండి భూమి తీసుకొని టీఎస్ ఐఐ సి విక్రయించిందని, అప్పుడు రైతులకు ఎకరాకు 10 లక్షలు మాత్రమే ఇచ్చారని అన్నారు. తీసుకున్న భూములలో ఇంకా కంపెనీలు రాకపోవడం తో ఆ రైతులు ఇప్పటికీ సాగు చేసుకుంటున్నారని అన్నారు. యధావిధి ఇప్పుడు కూడా పంటలు నారు వేశాక అన్యాయంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ అర్ధ రాత్రి కరెంట్ కట్ చేసారని అన్నారు. ప్రభుత్వం భూములను ఏ పనికి తీసుకున్నారో ఆ పనికి వాడని యెడల ఆ భూములను తిరిగి అదే రైతులకు ఇవ్వాలన్నారు. 24 గంటల్లో కరెంటును పునరుద్ధరించక పోతే రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యం లో ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నవోదయ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## సిపిఎస్ రద్దు చేయాలి

- **ఉపాధ్యాయుల నల్ల బ్యాడ్జీలతో నిరసన....**

**మెదక్ ఆగస్టు 23 (ప్రజా స్వరం)**

సిపిఎస్ రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆధ్వర్యంలో మెదక్ మండల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మెదక్ మండల తహసిల్దార్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో తహసిల్దార్ లక్ష్మణ్ బాబు కు సిపిఎస్ రద్దును కోరుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2004 నుంచి అమలు అవుతున్న సిపిఎస్ విధానాన్ని నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఆగస్టు 23, 2014 న అదేవిధంగా కొనసాగిస్తూ జీవో నంబర్ 28 ద్వారా తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయుల నడ్డి విరవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు మెరుగు నరేందర్, ప్రధాన కార్యదర్శి నాయిని సత్యనారాయణ, మోయగారి నవీన్, శ్రీనివాస్, మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలు మీకు పట్టవా

- **రాజ్ పల్లి లో పిహెచ్సి లేక గర్భిణీల ఇబ్బందులు....**
- **మెదక్ పిల్లికొటాల నుండి వెల్దుర్తి రోడ్డు గుంతలమయం...**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్..**

**మెదక్ ఆగస్టు 23 (ప్రజా స్వరం)**





మెదక్ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షురాలు బెండ వీణ ఆధ్వర్యంలో శనివారం మెదక్ తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు కు జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ మండల పరిధిలో రాజ్ పల్లి గ్రామంలో పిహెచ్సి లేకపోవడంతో గర్భిణీలకు చుట్టుపక్కల గ్రామాలకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కొంటూర్ పెద్ద చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తే ఇక్కడి రైతులకు సాగు కు ఉపయోగపడుతుందని అన్నారు. బాలానగర్ మత్తడి పూర్తి ఇసుకతో నిండిపోయిందని పూడికతీత చేయవలసిందిగా తెలిపారు. మక్త భూపతిపూర్, తిమ్మానగర్ పరిధిలో గట్టు మైసమ్మ గుడి వద్దకు బీటి రోడ్డు, మెదక్ పిల్లికొటాల నుండి వెల్దుర్తి వరకు రోడ్డు గుంతలమయమై ఇబ్బందికరంగా ఉందని రోడ్డు పునరుద్ధరిస్తే అక్కడి ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పిన మహిళలకు 2500 రూపాయలు వెంటనే అమలు ఏమైందని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని అన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోకపోతే బీజేపీ పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మధు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, నాయకులు విజయ్, ఆకుల ప్రభాకర్ సారా లక్ష్మణ్ గౌడ్, సాయికిరణ్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం):**

వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సింగారపు రాచయ్య కాలనీలో గల పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ పూజ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణ పై అవగాహన కలిగివుండాలి

**మెదక్ ఆగస్టు 23 (ప్రజా స్వరం)**

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్వర్యంలో శనివారం రెండు రోజు జాతీయ సెమినార్ కార్యక్రమం మెదక్ పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డీవో డా. రమాదేవి, జి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునికగా ఉపయోగిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను అందరూ కూడా ఉపయోగిస్తున్నరని అన్నారు. మారుతున్న కాలంతో పాటు విద్యార్థులు తమ విద్యా నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలని తెలిపారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణ లతో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, అధ్యాపకులు శరత్ రెడ్డి, తిరుమల రెడ్డి, సురేందర్ రావు, వినోద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మట్టి గణపతే మహాగణపతి

- **పర్యావరణ పరిరక్షణ లో భాగం కావాలి.**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఆగస్టు 23 (ప్రజా స్వరం)**

పర్యావరణాన్నీ పరిరక్షిద్దాం మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం. అని జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి తద్వారా చెరువులు, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్సిపురం పర్యావరణ ఇంజనీర్ కుమార్ పాఠక, టి. రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి సిపిఐ జిల్లా నాయకుల నివాళి

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం):**

పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. కొడంగల్నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ తదితరులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శనివారం కోడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు, పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారని, అనేక సమస్యలపై పార్లమెంట్ ల్లో గళం విప్పిన మహనీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహనీయుడన్నారు, సీపీఐ ఒక మహనీయుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. చనిపోయిన కూడా సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని గాంధీ ఆసుపత్రికి దానం చేసి తన శరీరం కూడా విద్యార్థులకు ఉపయోగపడేందుకు ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు, ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ హకీమ్.లాలయ్య. హఫీజ్ షాకీర్.అంజమ్మ. ఆశమ్మ. అశోక్. నర్సిములు. రాజు నాయక్, భీములు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా సిపిఐ నాయకులు**

జనార్ధన్ రెడ్డి , విజయలక్ష్మి పండిత్ ల నివాళి

అపారమైన మేధస్సుతో, కమ్యూనిస్టు యోధుడు గా, పార్లమెంట్ సభ్యునిగా, జాతీయ కార్యదర్శిగా ఎన్నో పోరాటాల రూప కర్తగా, ఎన్నో సమరశీల పోరాటాలు చేసిన సురవరం సుధాకర్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని వికారాబాద్ జిల్లా సిపిఐ నాయకులు విజయలక్ష్మి పండిత్, జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఏ ఐ ఎస్ ఎఫ్, పార్టీ పోరాటాలు చేసినప్పుడు మా వెన్నంటుండి, ధైర్యం చెప్పిన నాయకులు. ఎంతో హుందాగా రాజకీయాల్లో, తెలంగాణ ఉద్యమంలో ఒక దిక్సూచిగా ఉన్నవారి పాత్ర మరువలేనిది. అపారమైన జ్ఞానం వారిది. చివరి వరకు ఎంత అనారోగ్య పరిస్థితి ఉన్నా పార్టీ కార్యక్రమాలకు వచ్చి ప్రసంగించారు. ఎప్పుడు స్వార్థ రాజకీయాలకు పోలేదు. పార్టీ సిద్ధాంతాలను విలువలను కాపాడారు. లాభ మైనా నష్ట మైన ఎంతటి స్థాయి వారైన తప్పు చేస్తే కచ్చితంగా చెప్పేవారు..వారి జీవితం కమ్యూనిస్టులకు గొప్ప స్ఫూర్తి. వారు లెజెండ్. చివరి వరకు వారి జ్ఞాపక శక్తి పదిలంగా ఉండడం అంటే వారి ఆత్మ ధైర్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. వారి ప్రసంగం వినాలని, తపన ఎప్పుడూ ఉండేది. అపారమైన పరిజ్ఞానం తో వారు రాజకీయాలను విశ్లేషించేవారు. ఒక కుటుంబ సభ్యున్ని, పెద్దదిక్కుని కోల్పోయాము. వారి మరణం కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణ రాష్ట్రమే కాదు, దేశానికి తీరని లోటుగా భావిస్తున్నాం అని సంతాపాన్ని వ్యక్తం చేశారు.







# మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజాస్వరం):**

మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లుప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాల తో పాటు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, రేషన్ కార్డు, ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు. మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డు లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు. మీసేవ నిర్వాహకులు రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈజిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.






# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం చాలా అవసరం

- **వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం):**

గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఎస్పీ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం.పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి. శాంతియుత వాతావరణం, సురక్షితమైన సమాజం మనందరి సామూహిక బాధ్యత" అని తెలిపినారు. శాంతి కమిటీ సభ్యులు సమాజంలో శాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈ సమావేశాలు మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు.

**భద్రతా చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

గణేష్ ఉత్సవాల సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు:

* మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి.
* ఎలక్ట్రికల్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి.
* అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి.
* పౌరుల భద్రత కోసం మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.
* నిమజ్జనం సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి.

వదంతులపై అప్రమత్తత

"సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అవాస్తవ సమాచారం, వదంతులను ప్రజలు నమ్మవద్దు. అలాంటి సందేహాలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అల్లర్లను రెచ్చగొట్టే సందేశాలు, పోస్టులు పెట్టేవారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. "మీ సమస్యలను ధైర్యంగా చెప్పండి, వాటి పరిష్కారానికి మా పూర్తి సహకారం అందిస్తాం. పండుగను జరుపుకునేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ సిస్టమ్స్ విషయంలో కోర్టు ఆదేశాలను గౌరవించాలని" ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పీస్ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవాలి





- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, ఆగస్టు 23 (ప్రజాస్వరం):**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణకు వరి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం సేకరణ నిమిత్తం ఏర్పాట్లపై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ లో సన్న రకం వరి ధాన్యం సేకరణ ఉండనున్నట్లు దానికి అనుగుణంగా అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలన్నారు. జిల్లాలో లక్షా 5వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం లక్ష్యం కాగా దొడ్డు రకం 31200 మెట్రిక్ టన్నులు, సన్న రకం 73800 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణకు అంచనాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు అనుగుణంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూనిక, తేమ, తూర్పారబెట్టే యంత్రాల ఏర్పాటుతో పాటు సంచులను అందుబాటులో ఉంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, డిసిఎస్ఓ సుదర్శన్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిసిఓ నాగార్జున, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## అట్టహాసంగా ఈషా గ్రామోత్సవం వేడుకలు

**మెదక్ ఆగస్టు 23 (ప్రజా స్వరం)**

మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా రూరల్ ప్రీమియర్ లీగ్ 2025 కు ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ మహేందర్ హాజరయ్యారు. అనంతరం క్రీడాకారులను కలిసి గ్రామోత్సవం వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలు వల్ల మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు తొలి మెట్టు అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలను ఆడడంతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశం, గ్రామోత్సవ కోఆర్డినేటర్స్ శ్రీదేవి, వేదేశ్వర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ గృహనిర్మాణాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అంపిణి



**వికారాబాద్, ఆగస్టు 23 ప్రజా స్వరం:**

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 5 కొత్రేపల్లి లో ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు సంబందించిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను స్పీకర్, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద. సుధాకర్ రెడ్డి శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, పట్టణ sc సెల్ అధ్యక్షులు యాదగిరి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు 1.మహేందర్ రెడ్డి 2.జహంగీర్ 3. జ్యోతి 4.అరుణ మరియు మాజీ కౌన్సిలర్ కాషయ్య.చాకలి సత్యయ్య. శ్రీనివాస్ , శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం వార్షికోత్సవం

**వికారాబాద్, ఆగస్టు 23(ప్రజా స్వరం):**

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 33 సింగరాయపు రాచయ్య కాలనీలో గల శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం 7వ వార్షికోత్సవం సందర్భంగా కాలనీవాసుల పిలుపుమేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి శనివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ సందర్భంగా వారిని కాలనీ పెద్దలు, మహిళలు ఘనంగా సన్మానించడం జరిగింది



## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- **మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.**
- **సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**
- **డీజే లకు అనుమతులు లేవు.**
- **గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం.**
- **వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**
- **పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**గోదావరిఖని, ప్రజాస్వరం:**







రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబీ ల పండుగల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786లో మంచిర్యాల జోన్ పరిధిలో 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24*7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ ఉన్ నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- **గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉల్ నబీ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కొత్త వైరస్ కలకలం.. ఏమిటీ వైరస్.. ఎలా వ్యాపిస్తుంది?

**మరోసారి చైనాలో కొత్త వైరస్ కలకలం రేపుతోంది. ఆ దేశంలో చాలా మంది ఆస్పత్రి పాలవుతున్నట్టు వార్తలు గుప్పుమంటున్నాయి. అసలు ఈ వైరస్ సంగతేంటి? ఎలా వ్యాపిస్తుంది? దీని కథాకమామిషు ఏమిటి? ఈ కథనంలో తెలుసుకుందాం..**



గతంలో చైనాలో పుట్టిన వైరస్ మొత్తం ప్రపంచాన్నే వణికించిన విషయం తెలిసిందే. తాజాగా అటువంటి వైరస్ వ్యాపించిందంటూ మరోసారి వార్తలు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా ఏదో గుర్తు తెలియని వ్యాధితో చైనాకు చెందిన పలువురు ప్రజలు వ్యాధి బారిన పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో ప్రపంచదేశాలన్నీ మరోసారి వణికిపోతున్నాయి. ఈ వైరస్ ఇండియాలోకి కూడా అడుగుపెట్టబోతున్నదా? ప్రపంచదేశాలను కుదిపేయబోతున్నదా? అన్న డౌట్స్ వస్తున్నాయి.

**కొత్త వైరస్ లక్షణాలు ఏమిటి?**

కొత్తగా వైరస్ సోకిన వ్యక్తులకు ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలు వస్తున్నట్టు తెలుస్తోంది. ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందులతో పాటు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయట. ఈ కొత్త వైరస్ లక్షణాలు సైతం కరోనా మాదిరిగానే ఉండడంతో ప్రజలంతా భయపడుతున్నారు. ముప్పు ఎటువైపు నుంచి మళ్ళీ దాపురిస్తుందోనని కంగారు పడుతున్నారు. కరోనా మ్యుటేట్ చెంది మళ్ళీ ప్రమాదకరంగా మారి ప్రజలపై దాడి చేస్తుందా అనే భయాందోళనలో ప్రజలు బతుకుతున్నారు.

**భారతీయుల్లో భయం.. భయం**

చైనాలో కొత్తగా విస్తరిస్తున్న వైరస్ కారణంగా భారతీయులు కూడా చాలా భయాందోళనలు చెందుతున్నారు. ఇది ఎక్కడ మన దేశంలో ప్రవేశిస్తుందోనని కంగారు పడుతున్నారు. అయితే ఈ వైరస్ మన ఇండియాలోకి వచ్చేందుకు కూడా అవకాశాలు లేకపోలేదు. ఇటీవల చైనాతో మన దేశానికి ఉన్న తగాదాలు తగ్గిపోవడంతో పాటు ఇరు దేశాల బోర్డర్లు ఓపెన్ కావడంతో ఇది సులభంగా మన దేశంలోకి ప్రవేశిస్తుంది నిపుణులు అంచనా వేస్తున్నారు. పైగా చైనా నుంచి టూరిస్టులు కూడా ఇటీవల మన దేశానికి ఎక్కువగా వస్తున్నారని, దాని కారణంగా ఈ వైరస్ ఇండియాలోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

దీంతో పాటు మన దేశానికి చెందిన చాలా మంది ఇటీవల కాలంలో టూర్స్ కోసమని ఇతర దేశాలకు ఎక్కువగా వెళ్తున్నారు. దీని కారణంగా వారికి కూడా వ్యాధి సోకే అవకాశం ఉంది. ఇప్పటికైతే ఆ వ్యాధి ఒకరి నుంచి ఇంకొకరికి సోకుతుందా లేదా అనే క్లారిటీ లేనప్పటికీ, కరోనా లక్షణాలు ఉన్నాయి కాబట్టి ఆ వ్యాధి కూడా ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ ఒకరి నుంచి ఒకరికి సోకితే టూరిజం, వ్యాపారం, ఇతర మార్గాల ద్వారా అది మన దేశంలో కూడా ప్రవేశించే అవకాశం ఉంది.

**నివారణ మార్గాలు**

మన దేశంలో ప్రమాదంలో పాదకుముందే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ వైరస్ సోకినట్లు తెలిస్తే విమాన సర్వీసులను రద్దు చేయాలి. సోకిన వ్యక్తికి పరీక్షలు జరిపి ఇతరులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముందస్తుగా స్పందిస్తూ.. ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేయాలి. ప్రమాద తీవ్రత ఎక్కువ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పుడే ఇలాంటి పెనుముప్పుల నుంచి దేశంతో పాటు దేశంలోని ప్రజలను కూడా కాపాడుకోవచ్చు.




# మహారాష్ట్ర స్పెషల్ రెసిపీ

## తేచ్చా పచ్చడి.. ఇలా తయారు చేసుకుందాం..!

మహారాష్ట్ర ప్రజలు ఎంతో ఇష్టంగా తినే రెసిపీల్లో తేచ్చా పచ్చడి కూడా ఒకటి. తేచ్చా పచ్చడి ప్రధానంగా పచ్చి మిర్చీలు ఉపయోగించి తయారు చేస్తారు. అసలు ఈ పచ్చడి ఎలా తయారుచేసుకోవాలి. దీనికి కావాల్సిన పదార్థాలు ఏమిటి? ఈ పచ్చడి స్పెషాలిటీ ఏమిటి? అనేది ఈ కథనంలో తెలుసుకుందాం. తేచ్చా పచ్చడిని వేడి వేడి అన్నంతో లేదా రోటీలు లేదా చపాతీలతో కలిపి తింటే అద్భుతంగా ఉంటుంది. మరాఠీలకు ఈ పచ్చడి ఎంతో ప్రీతిపాత్రమైనది. ఈ పచ్చడిని సింపుల్ గా ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు**

బజ్జీ మిర్చి
పల్లీలు
జీలకర్ర
వెల్లుల్లి
నూనె
ఉప్పు




**తేచ్చా తయారీ విధానం**

ముందుగా స్టవ్ మీద పెనం పెట్టి దానిమీద 8 బజ్జీ మిర్చిలను తొడిమలు తీసి ఒక్కో మిర్చిని రెండు మూడు ముక్కలుగా చేసి పెనంమీద వేసి మిర్చిపై నల్లని మచ్చలు ఏర్పడేంతరవకు కలుపుతూ వేపుకోండి. మిరపకాయ ముక్కలమీద నల్లగా మచ్చలుగా రావడం ప్రారంభమైనప్పుడు వాటిమీద ఒకటిన్నర టేబుల్ స్పూన్ నూనె, పావు కప్పు వేరుశెనగ పప్పు, పొట్టు తీసిన 2025 వెల్లుల్లి రెబ్బలు, 1 టీస్పూన్ జీలకర్ర వేసి మంటను సిమ్ లో పెట్టి కలుపుతూ వేయించుకోండి. పల్లీలు వేగుతున్న సమయంలోనే వాటిపై తగినంత ఉప్పు చల్లుకోండి. పల్లీలు అన్నీ బాగా వేగిన తర్వాత కొంచెం కొత్తిమీర తరుగు అందులో వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి. ఇప్పుడు ఈ మొత్తాన్ని మిక్సీలో లేదా రోట్లో వేసి కచ్చాపచ్చాగా దంచుకోండి. రోట్లో వేసి దంచితేనే అసలు సిసలైన తేచ్చా టేస్ట్ వస్తుంది. ఈ తేచ్చాని వేడి అన్నంలో లేదా రోటీ,చపాతీల్లో కలిపి తింటే యమా రుచిగా ఉంటుంది.



# చలికాలంలో పెదవులు పగులుతున్నాయా? ఈ చిట్కాలు పాటించండి



వింటర్ సీజన్ లో చర్మం పొడిబారడటం వెరీ కామన్. ముఖ్యంగా పెదవులు కూడా పగులుతూఉంటాయి. అయితే అసలు ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలి. పెదవులు పగలకుండా ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి. అన్న విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.. శీతాకాలంలో గాలిలో తేమ తక్కువగా ఉండడం వల్ల చర్మం, ముఖ్యంగా పెదవుల చర్మం పొడిబారడం ఇంకా పగుళ్లు ఏర్పడటం మొదలవుతుంది. ఈ సమస్యను నివారించడానికి అనేక గృహ, ఆయుర్వేద నివారణలు అందుబాటులో

**వాటర్ ఎక్కువగా తీసుకోవాలి**

పగటిపూట తగినంత నీరు తాగాలి. దీంతో శరీరం మొత్తం తేమను కాపాడుతుంది. దాంతో పెదవుల పగుళ్ల సమస్యను కొంతమేర తగ్గిస్తుంది. నెయ్యి, వెన్న రెండూ చర్మానికి చాలా పోషకమైనవి. చలికాలంలో రాత్రి పడుకునే ముందు పెదవులపై నెయ్యి లేదా వెన్న రాసుకోవాలి. ఇది సహజమైన మాయిశ్చరైజర్గా పనిచేసి పెదవులకు తేమను అందిస్తుంది.



**తేనె..**

తేనె సహజ హైడ్రేటింగ్ ఏజెంట్. ఇంకా యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. తేనెను నేరుగా పెదవులపై అప్లై చేసి కొద్ది సేపటి తర్వాత కడిగేయాలి. ఇది పెదాలను మృదువుగా ఇంకా ఆరోగ్యంగా ఉంచుతుంది.



**కొబ్బరి నూనె**

కొబ్బరి నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి పొడి, పగిలిన పెదాలను నయం చేయడంలో సహాయపడతాయి. శీతాకాలంలో కొబ్బరి నూనెను రోజుకు చాలా సార్లు ఉపయోగించవచ్చు.



**నువ్వుల నూనె**

నువ్వుల నూనెను ఆయుర్వేదంలో చాలా ఉపయోగకరంగా భావిస్తారు. ఇది పెదాలకు లోతైన తేమను ఇస్తుంది. ఇది పగిలిన చర్మాన్ని నయం చేస్తుంది. చలికాలంలో క్రమం తప్పకుండా నువ్వుల నూనెను పెదవులపై అప్లై చేయడం వల్ల పెదాలు పొడిబారడం, పగిలిపోవడం వంటివి నివారించవచ్చు.



**ఆల్మండ్ ఆయిల్**

ఆల్మండ్ ఆయిల్‌లో విటమిన్ ఈ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పెదాలను మృదువుగా చేస్తాయి. ఇవి చల్లని వాతావరణం నుండి కాపాడతాయి. రాత్రి పడుకునే ముందు బాదం నూనె అవసరమైన చోట రాయండి.



**అలోవెరా జెల్:**

పెదవుల వాపు, చికాకును తగ్గించడానికి అలోవెరా జెల్ ఉపయోగించవచ్చు. ఇందులో ఉండే కూలింగ్ గుణాలు పెదవులకు ఉపశమనం కలిగించి, పగిలిపోకుండా చేస్తుంది.




**రోజ్ వాటర్:**

రోజ్ వాటర్ చర్మానికి చల్లదనాన్ని, తేమను అందిస్తుంది. దీన్ని కాటన్ బాల్‌తో పెదవులపై అప్లై చేయడం వల్ల పెదాలు హైడ్రేట్‌గా ఉంటాయి. ఇంకా వాటిపై వాపు కూడా తగ్గుతుంది.

**వేప నూనె:**

వేప నూనె యాంటీ బాక్టీరియల్ ఇంకా యాంటీ ఫంగల్, ఇది పగిలిన పెదవులలో సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పెదాలను మళ్లీ ఆరోగ్యంగా ఇంకా



# MOVIE TIME

08 | ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
24.08.2025
ఆదివారం | హైదరాబాద్

## వాళ్లు ఇచ్చిన చెక్కులతో ఇంటికి తోరణాలు కట్టేయొచ్చు

తాను యాంకర్‌గా ఉన్న సమయంలో ఎంతోమంది పారితోషికాలు ఇవ్వకుండా ఎగవేశారని, అడిగితే, తనపై దుష్ప్రచారం చేశారని వ్యాఖ్యాత ఉదయభాను ఆరోపించారు. సత్యరాజ్‌తో కలిసి ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో సత్యరాజ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. అంతేకాదు, యాంకర్‌గా చేసిన సమయంలో తన రెమ్యునరేషన్ గురించి కూడా చెప్పారు. వివిధ షోలకు యాంకర్‌గా చేసిన చెక్‌లు బౌన్స్ అవ్వగా, ఇప్పటికీ అవి తన దగ్గర ఉన్నట్లు తెలిపారు. వాటితో ఇంటికి తోరణాలు కట్టవచ్చని సరదాగా వ్యాఖ్యానించారు. కాస్త గట్టిగా డబ్బులు అడిగితే, 'ఉదయభాను పీడించి గోల చేస్తుంది' అంటూ ప్రచారం చేసేవారని వాపోయారు. తనకు టెలివిజన్ షోల కన్నా కూడా ఈవెంట్స్‌కు వెళ్లినప్పుడే సరిగా డబ్బులు వచ్చేవని తెలిపారు. వాటితోనే జీవితంలో నిలదొక్కుకున్నట్లు వివరించారు.





## సూపర్ యోధగా తేజ సజ్జా.. 'మిరాయ్' మేకింగ్ వీడియో




యువ నటుడు తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్‌అడ్వెంచర్ చిత్రం 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జీ. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నాడు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పురాణాల ప్రకారం, అశోక చక్రవర్తి కళింగ యుద్ధం తర్వాత పశ్చాత్తాపంతో తొమ్మిది పవిత్ర గ్రంథాలను సృష్టించాడు. ఈ గ్రంథాలను కాపాడే యోధుల్లో ఒకడిగా తేజ సజ్జ కనిపించనున్నారు. ఈ గ్రంథాలను దక్కించుకోవడానికి ప్రయత్నించే దుష్టశక్తిని (మంచు మనోజ్) అతను ఎలా ఎదుర్కొంటాడనేది ఈ సినిమా కథ. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేడు తేజ సజ్జా బర్త్‌డే కానుకగా మూవీ నుంచి మిరాయ్ మేకింగ్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో తేజ సూపర్ యోధగా మారడానికి ఎలా కష్టపడ్డాడో చూయించారు మేకర్స్.



## వరుస అప్డేట్స్‌తో మెగా గ్రాండ్ పార్టీ ఇస్తున్న చిరు..

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న ప్రాజెక్టుల నుంచి వరుస అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బర్త్ డే ట్రీట్‌గా 'మెగా-157' చిత్రానికి సంబంధించిన టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. 'పండగకి వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వదిలిన గ్లింప్స్‌లో మెగాస్టార్ స్టైలిష్ లుక్‌కు ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కూడా ఫిదా అయిపోయారు. షైన్ స్క్రీన్, హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, విష్ణు ప్రసాద్ నిర్మిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఇక ఈ మూవీ 2026 సంక్రాంతి కానుకగా విడుదల కాబోతుంది.

ఇదిలా ఉంటే.. బర్త్‌డే స్పెషల్‌గా మరో బ్లాక్ బస్టర్ అప్డేట్ ఇచ్చాడు చిరంజీవి. తన 158వ చిత్రానికి సంబంధించిన అప్డేట్ కూడా ఇస్తూ ఫ్యాన్స్‌కు ఫుల్ సర్‌ప్రైజ్ చేశాడు. ఈ మేరకు 'నా ప్రియమైన బాబీ కొల్లితో మరోసారి జత కట్టడం సంతోషంగా అండ్ ఎగ్జైటింగ్‌గా ఉంది. ఈ ప్రత్యేక ప్రయాణంలో KVN ప్రొడక్షన్స్ తో చేతులు కలపడం ఆనందంగా ఉంది. MEGA158 ChiruBobby2' అంటూ తెలిపాడు. ఇక డైరెక్టర్ బాబీ కొల్లి, మెగాస్టార్ చిరంజీవి కాంబినేషన్‌లో ఇప్పటికే వాల్తేరు వీరయ్య మూవీ వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పుడు మెగా 158 పోస్టర్ కూడా ఈ సినిమాపై మరిన్ని అంచనాలు క్రియేట్ చేసింది.



## భరించలేనంత హాట్‌గా మార్క్ చేసుకోండి..

బాలీవుడ్ యంగ్ బ్యూటీ సన్యా మల్హోత్రా 'దంగల్' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీనే బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో అమ్మడు ఓవర్ నైట్ స్టార్‌గా మారింది. ఆ తర్వాత తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. అంతేకాకుండా ఇటీవల తమిళ ఇండస్ట్రీకి సైతం పరిచయం అయింది. స్టార్ హీరో కమల్ హాసన్ 'థగ్ లైఫ్' సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం సన్యా మల్హోత్రా 'సన్నీ సంస్కారి కి తులసికుమారి' మూవీలో నటిస్తోంది. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాను ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇందులో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్నారు. అలాగే రోహిత్ సరాఫ్, మనీష్ పాల్, అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా? అని సినీ ప్రియులు వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, సన్యా మల్హోత్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. 'సన్నీ సంస్కారి కి తులసి కుమారి' సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి అయినట్లు తెలుపుతూ.. ''ఈ మూవీ షూటింగ్‌లో మేము చాలా సరదాగా గడిపాము. దీన్ని చూడటం చాలా సరదాగా ఉంటుంది. అక్టోబర్2 కోసం మీ క్యాలెండర్లను మార్క్ చేసుకోండి. ఎందుకంటే 'సన్నీ సంస్కారి కి తులసి' భరించలేనంత వేడిగా ఉంటుంది'' అనే క్యాప్షన్ జత చేసింది. అలాగే టీమ్ అందరితో కలిసి తీసుకున్న ఫొటోను షేర్ చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఓ మై గాడ్ వెయిట్ చేయలేకపోతున్నాము బ్లాక్ బస్టర్ లోడింగ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999